Downloaded from www.tsupdate.in

# రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**తరగతి:** 3 **మాధ్యమము:** తెలుగు **తరగతి:** పరిసరాల విజ్ఞానం

**పాఠం పేరు:** ఆకులతో అనుబంధం

**అంశం:** ఆకులు రాలడం

---

## కీలకభావనలు

1) ఆకులు రాలడం
2) కంపోస్టు గుంట

## అభ్యసన ఫలితాలు

విద్యార్థులు....

1) కొన్ని కాలాలలో చెట్ల ఆకులు రాలుతాయని తెలుసుకుంటారు.
2) ఆకులు రాలినప్పుడు పరిసరాలు అపరిశుభ్రంగా అవుతాయని గ్రహిస్తారు.
3) ఆకులు రాలినప్పుడు పరిసరాలు శుభ్రంగా ఊడ్చుకోవాలని తెలుసుకుంటారు.
4) రాలిన ఆకులు తగలబెడితే గాలి కాలుష్యం అవుతుందని గుర్తిస్తారు.
5) రాలిన ఆకులను కంపోస్టు గుంతను ఏర్పాటు చేసుకొని అందులో వేయాలి. కొద్దిరోజుల తర్వాత అది ఎరువుగా మారుతుందని తెలుసుకుంటారు.

## భావనల అవగాహన

మొక్కల ఆకులు కాలానుగుణంగా రాలుతుంటాయి. ఈ ఆకుల వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయి.కావున ఈ ఆకులను ఎప్పటికప్పుడు తొలగించి కంపోస్టు గుంతలో వేయాలి. ఆకులు వేసిన తరువాత ఆ కంపోస్టు గుంతలో కొంత మట్టిని చల్లాలి. కొన్ని రోజుల తర్వాత అది ఎరువుగా మారుతుంది.

1) రాలిన ఆకులను ఏం చేయాలి?

---------------------------------------------------------------
---------------------------------------------------------------
---------------------------------------------------------------

2) మీ ఇంట్లో / బడిలో ఆకులు రాలినప్పుడు మీరు ఏం చేస్తారు?

---------------------------------------------------------------
---------------------------------------------------------------
---------------------------------------------------------------

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

3) చెట్ల ఆకు రాలకముందు/ఆకు రాలిన తర్వాత ఏవిధంగా ఉంటాయో పరిశీలించి పరిశీలనా అంశాలు రాయండి.

## స్వీయ మూల్యాంకనము

1) చిత్రం చూడండి, సమాధానాలు చెప్పండి, రాయండి.



అ) చిత్రంలో పిల్లవాడు ఏం చేస్తున్నాడు?

ఆ) మీ పాఠశాలలో రాలిన ఆకులను ఏం చేస్తారు?

2) మీ పాఠశాలలో రాలిన ఆకులను ఎవరు శుభ్రం చేస్తారు? ఏవిధంగా శుభ్రం చేస్తారు?

3) కంపోస్టు గుంతలో ఏమేం వేస్తారు? అలా వేయటం వలన ఉపయోగం ఏమిటి?

4) కింద ఇచ్చిన బొమ్మలు గీయండి, రంగులు వేయండి.





www.tsupdate.in

Downloaded from www.tsupdate.in